

**జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేయనున్న ఇన్చార్జి మంత్రివర్యులు** **2**



# సంగారెడ్డి మెదక్

శనివారం 15 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:08

# నల్లవాగు ప్రాజెక్టు చరిత్ర..

## చివరి ఆయకట్టు వరకు సాగునీటి కథ



**కల్హేర్.14.ఆగస్టు ప్రజా జ్యోతి**

కల్హే ర్/ సిర్గాపూర్: సంగారెడ్డి జిల్లాలోని సిర్గాపూర్ మండలంలో నిర్మితమైన నల్లవాగు ప్రాజెక్టు ఈ ప్రాంత రైతాంగానికి దశాబ్దాలుగా సాగునీటి ఆధారంగా నిలుస్తోంది. కర్ణాటకలోని ఔరాద్ ప్రాంతం గుడిపల్లి గుట్టల్లో పుట్టే నల్లవాగు, కంగ్టి మండలం మీదుగా ప్రవహించి సిర్గాపూర్ మండలానికి చేరుతుంది. ఈ వాగుపై ప్రాజెక్టు నిర్మించడంతో దీనికి 'నల్లవాగు ప్రాజెక్టు'గా పేరు వచ్చింది.

**1969లో నిర్మాణం**


నల్లవాగు ప్రాజెక్టును సుమారు 1969లో నిర్మించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి ప్రాజెక్టును ప్రారంభించినట్లు అందుబాటులో ఉన్న వార్తా కథనాలు పేర్కొంటున్నాయి. సుమారు ఐదు దశాబ్దాలుగా ప్రాజెక్టు కుడి, ఎడమ కాలువల ద్వారా ఆయకట్టు భూములకు సాగునీరు అందిస్తోంది.

వివరాలు 2లో

## మహిళల ఆర్థిక స్వావలంబనకు

# కుట్టు యంత్రాలు

**-నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 14:**

బీసీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంతో పాటు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుట్టు యంత్రాల పంపిణీ పథకాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సూచించారు.ఆయన ప్రజాజ్యోతితో మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "ఇంటింటా ఇందిరమ్మ" కార్యక్రమంలో భాగంగా బీసీ మహిళలకు 100 శాతం రాయితీతో కుట్టు యంత్రాలను అందించేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తోందని అన్నారు.

వివరాలు 2లో




# సేవా స్ఫూర్తిని విద్యార్థులు అలవర్చుకోవాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 14:**

విద్యార్థులు చదువుతో పాటు సమాజ సేవలోనూ చురుకుగా పాల్గొని సేవా స్ఫూర్తిని అలవర్చుకోవాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ 'నాట్ మీ బట్ యూ' అనే నినాదంతో నిర్వహించిన అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 'నాట్ మీ బట్ యూ' అనే నినాదం ప్రతి విద్యార్థిలో సేవా భావం, సామాజిక బాధ్యతను పెంపొందించేందుకు స్ఫూర్తినిస్తుందని అన్నారు. యువతలో సేవా దృక్పథం పెంపొందితే సమాజంలో అనేక సానుకూల మార్పులు తీసుకురావచ్చని తెలిపారు.

వివరాలు 2లో

# నల్లవాగు ప్రాజెక్టు చరిత్ర..
# చివరి ఆయకట్టు వరకు సాగునీటి కథ

మొదటిపేజీ తరువాయి





ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం సుమారు 0.6 టీఎంసీలు కాగా, పూర్తి నీటిమట్టం 1,493 అడుగులుగా నమోదవుతోంది. వర్షాకాలంలో స్థానికంగా కురిసే వర్షాలతో పాటు ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు చేరడంతో ప్రాజెక్టు తరచుగా నిండిపోతుంది. భారీ వర్షాల సమయంలో మత్తడి ద్వారా అదనపు నీరు దిగువకు ప్రవహించి మంజీరలో కలుస్తుంది.

**సుల్తానాబాద్ నుంచి సాగునీటి ప్రయాణం**

నల్లవాగు ప్రాజెక్టు కుడి కాలువ పరిధిలో మొదటగా సిర్గాపూర్ మండలంలోని సుల్తానాబాద్, గోసాయిపల్లి, పోచాపూర్ గ్రామాల ఆయకట్టు భూములకు నీరు అందుతుంది. అనంతరం కాలువ కల్హేర్ మండలంలోకి ప్రవేశించి బీబీపేట, ఖానాపూర్ (కె), ఇందిరానగర్, కృష్ణాపూర్, కల్హేర్, మార్డి, ఫతేపూర్ ప్రాంతాల వరకు సాగుతుంది. అందుబాటులో ఉన్న వార్తా వివరాల ప్రకారం ఈ కుడి కాలువ పరిధిలో సుమారు 4,100 ఎకరాల ఆయకట్టు ఉంది.ప్రత్యేకంగా కుడి కాలువ వద్ద ఉన్న అత్యవసర కాలువ ద్వారా సుల్తానాబాద్, గోసాయిపల్లి. తదితర గ్రామాలకు నీటి యొక్క లభిస్తుంది అలాగే చివరి ఆయకట్టు అయినా కల్హేర్.కిష్టాపూర్ వరకు చెడిపోయిన పూర్తిగా స్వాధీనం చేసుకుని రైతులు గుర్తులు యొక్క ఆనవాలు లేకుండా చేసిన రైతులు వాటిని గుర్తించి సరైన రహదారిలో నీరు అందిస్తే చివరి ఆయకట్టు వరకు మీరు అందుతుందని వ్యవసాయ సోదరులు విన్నవించుకుంటున్నారు

## సేవా స్ఫూర్తిని విద్యార్థులు అలవర్చుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సేవా భావం పెంపొందుతాయని పేర్కొన్నారు. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, రక్తదానం, మాదకద్రవ్యాల నిర్మూలన, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఈ ర్యాలీ ప్రజల్లో సామాజిక బాధ్యతపై అవగాహన పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు. 'నేను కాదు నువ్వు' అనే సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు కుట్టు యంత్రాలు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో అర్హులైన సుమారు 1.19 లక్షల మంది బీసీ మహిళలకు కుట్టు యంత్రాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఒక్కో లబ్ధిదారురాలికి సుమారు రూ.12 వేల విలువైన కుట్టు యంత్రాన్ని ఉచితంగా అందించనున్నారు.

**అర్హత ఉన్న మహిళలకు ప్రాధాన్యత**

వితంతువులు, ఒంటరి మహిళలు, నిరాశ్రయ మహిళలు, అనాథలు, దివ్యాంగులు, కుట్టుపనిలో అనుభవం లేదా శిక్షణ ఉన్న మహిళలకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు ఇంటి వద్దే స్వయం ఉపాధి పొందుతూ కుటుంబ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు.

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఇలా ..**

అర్హులైన మహిళలు ఆన్‌లైన్ పోర్టల్‌లో కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకుని, అవసరమైన వివరాలను నమోదు చేసి, సంబంధిత ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలి. అనంతరం దరఖాస్తును సమర్పించి రిజిస్ట్రేషన్ నంబర్‌ను భద్రపరుచుకోవాలి.దరఖాస్తు సమయంలో ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, వయస్సు, నివాస ధ్రువీకరణ పత్రాలు, రేషన్ కార్డు తదితర అవసరమైన పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు.

**సమీప మీ సేవ కేంద్రాల్లోనూ సంప్రదించవచ్చు**

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే విషయంలో ఇబ్బందులు ఎదురైతే అర్హులైన మహిళలు తమ సమీప మీ సేవ కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు ప్రక్రియలో సహాయం పొందవచ్చని తెలిపారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం స్థానిక మున్సిపల్ కార్యాలయం లేదా బీసీ సంక్షేమ శాఖ అధికారులను కూడా సంప్రదించాలని సూచించారు.నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అర్హులైన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని కోరారు.

## జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేయనున్న ఇన్చార్జి మంత్రివర్యులు

మొదటిపేజీ తరువాయి

మెదక్ (ప్రజాజ్యోతి )

శనివారం రోజు 80వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఉదయం 9 గంటల 30 నిమిషాలకు వివేక్ వెంకటస్వామి కార్మిక ఉపాధి శాఖ మాత్యులు మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు విచ్చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ శాసనసభ సభ్యుడు మైనంపల్లి రోహిత్ రావు కూడా పాల్గొంటారు. ఇట్టి కార్యక్రమ మెదక్ పట్టణంలో గల ఎస్పీ ఆఫీస్ పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో అన్ని ఏర్పాట్లను పూర్తి చేసిన కలెక్టర్ మరియు ఎస్పీ

# రావెల్లి చిన్నారులకు చేయూత... విద్యార్థులకు షూస్, సాక్స్‌ల పంపిణీ



**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఆగస్ట్ 14:**

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు రావెల్లి ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు వార్డు కౌన్సిలర్ ఐలేష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్కూల్ షూస్‌తో పాటు 2 జతల సాక్స్‌లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ హాజరై విద్యార్థులకు షూస్, సాక్స్‌లు అందజేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి అండగా నిలవడం అభినందనీయమని ఈ సందర్భంగా వారు తెలిపారు. విద్యార్థుల సౌకర్యం, పాఠశాలపై ఆసక్తి, మెరుగైన భవిష్యత్తే లక్ష్యంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సమతా కాశి రెడ్డి, తూప్రాన్ మండల విద్యాధికారి పార్వతి సత్యనారాయణ, వార్డు కౌన్సిలర్లు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# విద్యార్థులకు అండగా యువనాయకుడు కౌన్సిలర్ మన్నె స్వామి..

## - సొంత నిధులతో స్పోర్ట్స్ యూనిఫామ్‌ల పంపిణీ





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఆగస్టు 14:**

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు అల్లాపూర్ పాఠశాల విద్యార్థులకు వార్డు కౌన్సిలర్, యువనాయకుడు మన్నె స్వామి తన సొంత నిధులతో స్పోర్ట్స్ యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. విద్యార్థుల పట్ల తనకున్న ప్రేమ, బాధ్యతను చాటుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన యూనిఫామ్‌ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ సమతా కాశి రెడ్డి, ఎంఈఓ సత్యనారాయణ, అన్ని వార్డుల కౌన్సిలర్లు హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులకు అల్లాపూర్ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులపై ప్రేమతో తన సొంత నిధులతో స్పోర్ట్స్ యూనిఫామ్‌లు అందించిన కౌన్సిలర్ మన్నె స్వామిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదిగి అల్లాపూర్ గ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చైర్మన్ బొంది రజిని రవీందర్ గౌడ్ తెలిపారు. విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం, క్రీడలకు చేయూత, భవిష్యత్తుకు బలమైన పునాది అనే లక్ష్యంతో మన్నె స్వామి చేపట్టిన ఈ కార్యక్రమంపై గ్రామస్తులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపూర్ గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 15 కిలోమీటర్ల మేర వెంటనే డాంబర్ రోడ్ వేయాలి

**మెదక్ (ప్రజా జ్యోతి)**



నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ కమాన్ నుంచి నందగోకుల్ గ్రామం వరకు డాంబర్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నస్కల్, నందగోకుల్, చల్మెడ గ్రామాల మీదుగా కమాన్ వరకు సుమారు 15 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి రూ.13 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయని, అనంతరం తాము ఎన్నికల్లో ఓడిపోవడంతో రోడ్డు పనులను పట్టించుకునే వారు లేకుండా పోయారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు గెలిచి ఇంచుమించు మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా రోడ్డు పనులపై దృష్టి సారించలేదని ఆరోపించారు. దీంతో నస్కల్ గ్రామస్తులు నిరాహార దీక్ష చేపట్టగా, కేవలం నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపట్టి మిగిలిన రోడ్డు పనులను అర్ధంతరంగా వదిలేశారని అన్నారు. ఈ రోడ్డును వెంటనే పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

# గత 20 సంవత్సరాల నుండి నోచుకోని రోడ్ పనులు

**మెదక్ (ప్రజాజ్యోతి)**

మెదక్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల దాయర నుండి గాంధీనగర్ కి వెళ్లే దారి పనులు చాలా సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్నాయి ఈ రోడ్డు పూర్తయితే మెయిన్ రోడ్డుకు కనెక్టివిటీ పెరుగుతుంది. హవేలీ ఘనాపూర్ మండల కేంద్రానికి ఈ రోడ్డు దగ్గరగా ఉంటుంది. ఈ రోజు మీూా మైనంపల్లి రోహిత్ రావు కృషి వలన 42 లక్షలతో సిసి రోడ్డు సాంక్షన్ అయి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది . ఇందులో చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజు వైస్ చైర్మన్ నరేష్ కౌన్సిలర్ దయారా వీధి కౌన్సిలర్ అరుణ సిద్ధిరాములు కాంగ్రెస్ నాయకులు పోచేందర్ మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# చిరాగ్‌పల్లిలో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం ప్రారంభించిన

## - రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్, ఆగస్టు 14(ప్రజా జ్యోతి న్యూస్)**

జహీరాబాద్ మండలంలోని చిరాగ్‌పల్లీ గ్రామంలో రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి శుక్రవారం కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. గ్రామంలో రహదారి సౌకర్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో ఈ పనులను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మిని ప్రకాష్, మాజీ సర్పంచ్ నర్సింహారెడ్డి, అనేగుంట సర్పంచ్ నరేష్, సీనియర్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, సునీల్ మరియు గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శివ్వంపేట పోలీస్ స్టేషన్‌లో ఘనంగా వన మహోత్సవం

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్టు 14:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శివ్వంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని వివిధ రకాల నీడనిచ్చే,పండ్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణను పచ్చదనంతో నింపే లక్ష్యంతో మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అధికారులు పేర్కొన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించి, పెంచే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఎస్సై మధుకర్ రెడ్డి పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రతను కాపాడుతూ పచ్చదనం పెంపొందించడంలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ చల్ల మధుకర్ రెడ్డి,ఏఎస్సైలు,హెడ్ కానిస్టేబుళ్లు,కానిస్టేబుళ్లు,ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వడ్ల విట్టల్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి

**కల్హేర్. 14.ఆగస్టు ప్రజా జ్యోతి**

కల్హేర్: మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన వడ్ల విట్టల్ ఇటీవల మృతి చెందడంతో, ఆయన కుటుంబ సభ్యులను నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి పరామర్శించారు. వడ్ల విట్టల్ నివాసానికి వెళ్లిన భూపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, విట్టల్ గారి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు అలీ, మాజీ ఆత్మ చైర్మన్ రాంసింగ్. మాజీ సర్పంచ్ పండరి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు, నాయకులు నరేందర్, కుమ్మరి రాములు, చాకలి పీరయ్య, సాయిలు, నాగయ్య, గోపాల్, అబ్రహం, భూపతి, కృష్ణ, కుమ్మరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.





# యువత రక్తదానానికి ముందుకు రావాలి

## - రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 14:**



రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడేందుకు యువత ముందుకు రావాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సుధీర్ ఫ్రెండ్స్ ఫౌండేషన్, మెగా బ్లడ్ క్యాంప్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రక్తం అవసరమైన సమయంలో దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేయడం ఎంతో గొప్ప సేవ అని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై మరింత మందికి స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన సుధీర్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు, మెగా బ్లడ్ క్యాంప్ యూత్ సభ్యులను ఆయన అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బీ. రాజు ముదిరాజ్, మనూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకాష్, గోవింద్ రాథోడ్, ఫౌండేషన్ సభ్యులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సభకు సర్వం సిద్ధం

## - సంగారెడ్డిలో ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి

**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి :**



సంగారెడ్డిలో శనివారం జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. సభ ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. సీఎం బహిరంగ సభను లక్ష మంది తో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సభ విజయవంతం కోసం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామిలతో ప్రతిరోజూ సమీక్షిస్తున్నామని చెప్పారు. సంగారెడ్డి ఐబీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ప్రధానమంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్‌గాంధీల విగ్రహాలను ఆవిష్కరించనున్నారని తెలిపారు. సీఎం సభకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచే సుమారు 50 వేల మంది హాజరవుతారని జగ్గారెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వం అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చిందని విమర్శించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టి రాష్ట్రవ్యాప్తంగా కోటి ఐదు లక్షల మందికి అందించనుందని తెలిపారు. సభకు వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జర్మన్ షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని జగ్గారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, నాయకులు కిరణ్ గౌడ్, కూన సంతోష్, షఫీ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



# గైరన్ తండా రహదారి నిర్మాణానికి భూమిపూజ

## -70 ఏళ్ల రోడ్డు కలను సాకారం చేస్తున్నాం

## -ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 14:**

సిర్గాపూర్ మండల పరిధిలోని వాంగ్ధల్ గైరన్ తండా (డబ్ల్యూ)కు రహదారి నిర్మాణం కోసం నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, సబ్ కలెక్టర్ ఉమాహారతి శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే ట్రాక్టర్‌పై తండాకు వెళ్లి రహదారి, బ్రిడ్జి నిర్మాణ పనులపై అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి మాట్లాడుతూ.. గత ఏడాది ఇదే సమయంలో గైరన్ తండాను సందర్శించి రహదారి దుస్థితిని స్వయంగా పరిశీలించానని తెలిపారు. సాంకేతిక కారణాలు, కాంట్రాక్టర్ల వల్ల పనుల్లో జాప్యం జరిగిందని, ఇక ఎలాంటి ఆలస్యం లేకుండా పనులను పూర్తి చేసి వచ్చే









ఏడాది నాటికి రహదారి నిర్మాణాన్ని పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు.గైరన్ తండాలో విద్యుత్, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామపంచాయతీ నుంచి రూ.4 వేల డీడీ చెల్లిస్తే తండాకు అవసరమైన 10 విద్యుత్ స్తంభాలతో పాటు విద్యుత్ సామగ్రిని అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందర్భంగా తండావాసులు మాట్లాడుతూ.. తమ తండా అభివృద్ధికి ఎమ్మెల్యే సంజీవరెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న కిష్టారెడ్డి హయాంలోనే తమ తండాకు ఫార్మేషన్ రహదారి ఏర్పాటు చేసి విద్యుత్ సౌకర్యం కల్పించారని గుర్తుచేశారు.అప్పుడు కిష్టారెడ్డి మా తండాకు రోడ్డు, విద్యుత్ సౌకర్యాలు కల్పించారు. ఇప్పుడు ఆయన కుమారుడు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మా తండాకు పక్కా రహదారి, బ్రిడ్జి నిర్మాణంతో పాటు విద్యుత్, తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు రావడం ఎంతో సంతోషంగా ఉంది. దశాబ్దాలుగా రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ముఖ్యంగా వర్షాకాలంలో తండాకు రాకపోకలు మరింత కష్టంగా ఉండేవని తెలిపారు. ప్రస్తుతం రహదారి నిర్మాణానికి భూమిపూజ జరగడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.70 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న రహదారి కల సాకారం చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డికి తండావాసుల తరఫున జీవితాంతం రుణపడి ఉంటామని వారు కృతజ్ఞతలు తెలిపారు.

**రోడ్డుకు భూములు ఇచ్చిన రైతులకు సన్మానం**

రహదారి నిర్మాణం కోసం తమ భూములను అందించిన రైతులను ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి సన్మానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అభివృద్ధి పనుల కోసం రైతులు సహకరించడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిర్గాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు, వాంగ్ధల్ గ్రామం, గైరన్ తండా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, సర్పంచులు, మహిళలు, యువకులు, గ్రామ పెద్దలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

---

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా బహిరంగ సభను విజయవంతం

## - చేయాలని పిలుపునిచ్చిన మాజీ మంత్రి వర్యులు, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్

**జహీరాబాద్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి న్యూస్)**





నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు డా॥ఏ.చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో, నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నేడు ఆగస్టు 15న సంగారెడ్డిలో జరగనున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి  కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన ఏర్పాట్లను జన సమికరణను నాయకులు మరియు కార్యకర్తలు సమన్వ యంతో, చర్చించి కార్యక్రమాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో కృషి చేయాలని లిడా॥ఏ.చంద్రశేఖర్ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మల్లన్న పాటిల్, పవన్ రాథోడ్, మాజీ పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు, మాజీ వైస్ ఛైర్మెన్ ఖాజా మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బహిరంగ లేఖ

## - సీఎం పర్యటన రాజకీయ ప్రచారానికి పరిమితం కాకూడదు

## - సంగమేశ్వరబసవేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పనులు వేగవంతం చేయాలి:

## - ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సంగారెడ్డి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లాలోని రైతులు, ప్రజలు కీలక అభివృద్ధి పనులు, సాగునీటి ప్రాజెక్టులపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని సంగారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పేర్కొన్నారు. సీఎం అధికారిక పర్యటన కేవలం రాజకీయ ప్రచారానికి పరిమితం కాకుండా సంగారెడ్డి జిల్లా అభివృద్ధికి ఉపయోగపడేలా స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రికి ఆయన బహిరంగ లేఖ రాశారు.

### సంగమేశ్వరబసవేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

సంగారెడ్డి, జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాల పరిధిలోని 19 మండలాల్లో సుమారు 397 గ్రామాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉన్న సంగమేశ్వరబసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు తక్షణమే నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేయాలని చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు.దాదాపు 3.84 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టులు పూర్తయితే మెతుకుసీమ రైతాంగానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.ప్రస్తుతం వర్షాధారంగా వ్యవసాయం చేస్తున్న రైతులు సాగునీటి కోసం ఎదురుచూస్తున్నారని, ఈ ప్రాజెక్టులు పూర్తయితే వేలాది మంది రైతులకు శాశ్వత సాగునీటి భరోసా కలుగుతుందని చెప్పారు. పంటల సాగు విస్తీర్ణం పెరగడంతో పాటు వ్యవసాయంపై ఆధారపడిన గ్రామీణ కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని పేర్కొన్నారు.“ఈ ప్రాజెక్టులు పూర్తయితే వర్షాల కోసం ఆకాశం వైపు చూసే పరిస్థితి రైతులకు ఉండదు. వర్షాలు సకాలంలో పడకపోయినా సాగునీటి భరోసాతో రైతులు సమయానికి వ్యవసాయ పనులు చేపట్టి పంటలు పండించుకునే అవకాశం కలుగుతుంది. రైతులపై ఈ ప్రభుత్వానికి నిజంగా ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే సంగమేశ్వరబసవేశ్వర వంటి కీలక ప్రాజెక్టులపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలి” అని చింత ప్రభాకర్ అన్నారు.

### గత హామీలను అమలు చేయాలి

“సీఎం పర్యటనలో కొత్త హామీలు ఇవ్వడం కంటే గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ముందుగా అమలు చేయాలి. ప్రకటనలకే పరిమితం కాకుండా సంగారెడ్డి అభివృద్ధికి అవసరమైన నిధులను వాస్తవంగా మంజూరు చేసి పనులు ప్రారంభించాలి” అని ఆయన స్పష్టం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంగారెడ్డికి నిధులు మంజూరు చేస్తున్నామని ప్రకటనల్లో చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు కనిపించడం లేదని విమర్శించారు.“ప్రకటనల్లో నిధులు చూపించడం కాదు.. జీవోలు జారీ చేసి, నిధులు విడుదల చేసి, పనులు ప్రారంభించినప్పుడే సంగారెడ్డి ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయి” అని అన్నారు.

### పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

వేజ్ అండ్ నాన్-వేజ్ మార్కెట్ యార్డులు:

గత ప్రభుత్వ హయాంలో మంజూరైన సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల వేజ్ అండ్ నాన్-వేజ్ మార్కెట్ యార్డు పనులను పూర్తి చేయాలని కోరారు. సంగారెడ్డికి రూ.9.31 కోట్లు, సదాశివపేటకు రూ.7.30 కోట్లు మంజూరు కాగా, అవసరమైన నిధులను విడుదల చేసి పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.

### ఎస్ డి ఎఫ్ నిధులు :

గత ప్రభుత్వంలో సంగారెడ్డి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు రూ.29.33 కోట్ల ్రాణఖీ నిధులు మంజూరయ్యాయని, సదాశివపేట పట్టణానికి రూ.8 కోట్లు, సంగారెడ్డి పట్టణానికి రూ.20 కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. నిలిపివేసిన ఈ నిధులను తిరిగి మంజూరు చేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు.

### టియుఎఫ్ఐడిసి నిధులు:

సంగారెడ్డి పట్టణానికి గత ప్రభుత్వంలో రూ.45 కోట్ల ుఖఖీ×ణజ నిధులు మంజూరు కాగా వాటిని రద్దు చేశారని తెలిపారు. ఆ నిధులను తిరిగి మంజూరు చేసి అభివృద్ధి పనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

### మినీ హజ్ హౌస్:

సంగారెడ్డిలో మినీ హజ్ హౌస్ కోసం రూ.2 కోట్ల నిధుల లభ్యత మేరకు పనులు చేపట్టారని, పూర్తి స్థాయిలో ప్రజలకు ఉపయోగపడేలా చేయడానికి మరో రూ.2 కోట్ల అదనపు నిధులు మంజూరు చేయాలని కోరారు.

### ఆత్మకూర్‌సింగూర్ రోడ్డు:

ఆత్మకూర్ నుంచి సింగూర్ వరకు రోడ్డు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తయినప్పటికీ పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

### ఎంఆర్ఆర్ రోడ్లు :

నియోజకవర్గంలోని ఎంఆర్ఆర్ రోడ్ల పనులకు అవసరమైన చర్యలు తీసుకుని రహదారి సౌకర్యాలను మెరుగుపరచాలని కోరారు.

### మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు:

సంగారెడ్డి, సదాశివపేట పట్టణాల్లో మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్ భవనాల పనులు పూర్తయినప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదని తెలిపారు. వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని వాటిని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

### సంగారెడ్డికి మెట్రో రైలు పొడిగించాలి

ఇస్నాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో రైలు సేవలను పొడిగించాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ డిమాండ్ చేశారు.

ఇస్నాపూర్ నుంచి సంగారెడ్డి కేవలం సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉందని, ప్రతిరోజూ సంగారెడ్డి నుంచి రాష్ట్ర రాజధానిలోని వివిధ ప్రాంతాలకు ప్రజలు రాకపోకలు సాగిస్తున్న నేపథ్యంలో మెరుగైన ప్రజా రవాణా సౌకర్యం అవసరమని తెలిపారు. మెట్రో పొడిగింపు కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

### మహబూబ్ సాగర్ చెరువును అభివృద్ధి చేయాలి

సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ చెరువును జలవిహార్ తరహాలో అభివృద్ధి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన పర్యాటక, వినోద కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.

### ఆలయాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు

నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని చింత ప్రభాకర్ కోరారు. ఆలయాల వద్ద కళ్యాణ మండపాలు, మౌలిక వసతులు కల్పించడంతో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు.

### రాజకీయాలకు అతీతంగా సంగారెడ్డి అభివృద్ధి చేయాలి

సీఎం రేవంత్‌రెడ్డి సంగారెడ్డి పర్యటనను రాజకీయ ప్రచార కార్యక్రమంగా కాకుండా జిల్లా అభివృద్ధికి ఉపయోగపడే అవకాశంగా మార్చాలని చింత ప్రభాకర్ కోరారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెడిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను సంగారెడ్డి నియోజకవర్గంలో ఏర్పాటు చేయగలరు. “సంగారెడ్డి జిల్లా ప్రజలు, రైతులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యలకు ఈ పర్యటనలో శాశ్వత పరిష్కారం చూపాలి. ముఖ్యంగా సంగమేశ్వరబసవేశ్వర ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసి పనులు వేగవంతం చేయాలి. పెండింగ్‌లో ఉన్న రహదారులు, మార్కెట్ యార్డులు,ఎస్ డిఎఫ్ టియుఎఫ్ఐడిసి పనులు, మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు, మినీ హజ్ హౌస్, మెట్రో రైలు పొడిగింపు, మహబూబ్ సాగర్ అభివృద్ధి, ఆలయాల అభివృద్ధిపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలి. ప్రకటనలు కాకుండా జీవోలు, నిధుల విడుదల, పనుల ప్రారంభంతో అభివృద్ధి పనులు క్షేత్రస్థాయిలో కనిపించాలి” అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు.



# సీఎం రేవంత్‌రెడ్డి సంగారెడ్డి పర్యటనలో జహీరాబాద్‌కు అభివృద్ధి నిధులు మంజూరు చేయాలి

## - ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు

**జహీరాబాద్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి న్యూస్)**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రవిమర్శలు చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి సంగారెడ్డి పర్యటనలో ఖాళీ మాటలు కాకుండా జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు పేర్లు మార్చడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని విమర్శించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రోడ్ల అభివృద్ధికి రూ.73 కోట్లు, ఆర్అండ్‌బీ శాఖ ద్వారా రూ.30 కోట్లు మంజూరైనా, కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నిలిపి వేసిందన్నారు. దీంతో నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి దారుణంగా మారిందని తెలిపారు.జహీరాబాద్ మున్సిపాలిటీకి మంజూరైన రూ.50 కోట్లలో రూ.25 కోట్ల పనులు పూర్తయ్యాయని, మిగిలిన రూ.25 కోట్ల పనులు నిలిచిపోయాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సంగమేశ్వర బసవేశ్వర ప్రాజెక్టులకు రూ.4 వేల కోట్లు మంజూరు చేసి, లక్షా ఆరు వేల ఎకరాలకు సాగునీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అసెంబ్లీలో నియోజకవర్గ సమస్యలను పలుమార్లు ప్రస్తావించినప్పటికీ, ప్రభుత్వం నుంచి 'నోట్ చేసుకుంటాం' అనే సమాధానం తప్ప సమస్యలకు పరిష్కారం చూపడం లేదని విమర్శించారు. ఇటీవల ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలిసి జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశామని, కేంద్రం వాటిని పరిశీలిస్తామని స్పందించిందని తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్నిసార్లు వినతులు ఇచ్చినా స్పందన లేక పోవడం బాధాకరమని ఎమ్మెల్యే మాణిక్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్ప, మాజీ ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడం పల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, కౌన్సిలర్లు దీపక్, మహిపాల్ యాదవ్, ప్రవీణ్, మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ నరసింహ గౌడ్, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సురేష్, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు శివప్పతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలుపై సీఎం సమాధానం చెప్పాలి

## -మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 14:**

సంగారెడ్డి జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి గత మూడు సంవత్సరాల్లో నారాయణఖేడ్ నియోజకవర్గానికి ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. నారాయణఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నారాయణఖేడ్‌కు ఎన్ని ఉద్యోగాలు కల్పించారు, నల్లవాగు ప్రాజెక్టుకు ఎంత నిధులు కేటాయించారు, తడ్కల్ మండల ఏర్పాటు విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటో వెల్లడించాలని కోరారు. అలాగే మహిళలకు నెలకు రూ.2,500, రైతు భరోసా కింద ఎకరాకు రూ.15 వేలు, కల్యాణలక్ష్మి, దళిత బంధు తదితర హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన వివరాలు ఇవ్వాలని అన్నారు. సభలు, సమావేశాలు నిర్వహించడం కాదని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడమే నిజమైన పాలన అని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా, ముఖ్యంగా నారాయణఖేడ్ నియోజకవర్గ పెండింగ్ సమస్యలపై సీఎం స్పష్టమైన ప్రకటన చేసి, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నజీబ్, మాజీ ఎంపీటీసీ ముజమ్మిల్, కౌన్సిలర్ అభిషేక్ షెట్కార్, పట్టణ అధ్యక్షుడు బి. నగేష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్హేర్: జెంలా తండాలో ఉచిత విద్యాసామాగ్రి పంపిణీ సర్పంచ్ గోవింద్ నాయక్

**కల్హేర్: 14.ఆగస్టు ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జల్లా లోని కల్హే ర్ మండలంలోని జెంలా తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంత్తడేటా , యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ఉచితంగా విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, జామెట్రీ బాక్సులు తదితర సామాగ్రిని అందజేశారు.సర్పంచ్ గోవింద్ నాయక్ విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఖేడ్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి సహకరిస్తున్న (అంత్తడేటా) , యూత్ ఫర్ సేవా సంస్థల సేవలను ఆయన అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమల్లేష్, సంతోష్, అంగన్వాడీ టీచర్ పద్మ తదితరులు పాల్గొన్నారు.



# నారాయణఖేడ్‌లో ఘనంగా తిరంగా యాత్ర

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 14:**

బీజేపీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ పట్టణంలో తిరంగా యాత్ర ఉత్సాహంగా పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు సిందోల్ దశరథ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. యాత్రను మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప ప్రారంభించారు. వందలాది మంది విద్యార్థులు, యువకులు జాతీయ జెండాలతో పాల్గొని 'భారత్ మాతాకీ జై', 'వందేమాతరం' నినాదాలతో పట్టణాన్ని మార్మోగించారు. దేశభక్తి, క్రమశిక్షణతో దేశాభివృద్ధికి కృషి చేయాలని నాయకులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు పత్రీ రామకృష్ణ, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోణం విఠల్, జిల్లా నాయకులు విలాస్ రావు, మారుతీ రెడ్డి, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్, రవి, సుధాకర్, సగుణాకర్, పట్నం మాణిక్, సాయి, నాగేష్ యాదవ్, సాయిరాం, పట్టణ కార్యదర్శి వెంకట్ రెడ్డి, కానికేందర్, గౌడ దశరథ్, ఉపాధ్యక్షులు అశోక్, లోకేష్, విష్ణు, ప్రవీణ్, బొమ్మ రాజు తదితరులు పాల్గొన్నారు.





# పాఠశాల విద్యార్థుల కోసం బీజేపీ నేత సేవాభావం

**అందోల్, ఆగస్టు 14 (ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో ప్రజా భాగస్వామ్యం అవసరమని చాటుతూ బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు శివ చందర్ ముందడుగు వేశారు. రాంసాన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలకు ఎలక్ట్రిక్ స్కూల్ బెల్‌ను ఆయన అందజేశారు. పాఠశాలలో సమయపాలన, విద్యార్థుల క్రమశిక్షణకు ఉపయోగపడేలా ఈ బెల్‌ను అందించినట్లు శివ చందర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు, ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. పాఠశాల అవసరాలను గుర్తించి సహకరించిన శివ చందర్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# పీఆర్టీయూ కల్వేర్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక

**కల్వేర్: 14.ఆగస్టు. ప్రజా జ్యోతి**

పీఆర్టీయూ టీఎస్ కల్వేర్ మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం కల్వేర్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గుండు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శిగా ఎల్. వంశీకృష్ణ, అసోసియేట్ అధ్యక్షుడిగా జి. సంజీవ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా హన్మంతు, కార్యదర్శిగా శివ భార్గవ్ ఎన్నికయ్యారు. మహిళా విభాగంలో అసోసియేట్ అధ్యక్షురాలిగా స్నేహ, ఉపాధ్యక్షురాలిగా వాణిశ్రీ, కార్యదర్శిగా ఐశ్వర్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా లక్ష్మణ్, మానయ్య, ప్రభు కొనసాగనున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సమావేశంలో ఉపాధ్యాయులు అభినందించి, సంఘ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.




# సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా, ప్రజా స్వామ్యాన్ని కాపాడుకోనేందుకు

- యువ కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలి
- కేంద్ర ప్రభుత్వ విధానాలతో యువ కార్మికులపై పెరుగుతున్న పని భారం, తగ్గుతున్న వేతనాలు
- సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకిద్దాం - ప్రజా స్వామ్యాన్ని కాపాడుకుందాం

అంశంపై సీఐటీయూ యంగ్ వర్కర్స్ స్టీరింగ్ కమిటీ జహీరాబాద్ క్లస్టర్ లిసెమినార్ లో

- సిఐటియు యంగ్ వర్కర్స్ జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ ఎస్.మహిపాల్





**జహీరాబాద్, ఆగస్టు 14 (ప్రజా జ్యోతి న్యూస్)**

సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా ప్రజాస్వా మ్యాన్ని కాపాడుకునేందుకు ప్రపంచ శాంతి కోసం యువత ఐక్యంగా ఉద్యమించాలని యువత ఉద్యమాలు పోరాటాలతోనే అనేక హక్కుల సాధన సాధ్యమవుతుందని దేశంలో కేంద్ర ప్రభుత్వం తీసు కుంటున్న నిర్ణయాల వల్ల యువ కార్మికులపై పని భారం పెరిగి వేతనాలు తగ్గుతున్నాయని ప్రపంచంలో శాంతి లేకుండా సామ్రాజ్యవాద దేశాలు దేశాలకు దేశాలకు మధ్య యుద్ధాలు నడుపు తూ యుద్ధాలను ప్రేరేపిస్తూ ప్రజలను బయోత్పాతానికి గురి చేస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా చైతన్య వంతంగా ఉద్యమించాలని సిఐటియు యంగ్ వర్కర్స్ స్టీరింగ్ కమిటీ జిల్లా కన్వీనర్ ఎస్.మహిపాల్ పిలుపు నిచ్చారు. నిన్న రాత్రి శ్రామిక భవన్ లో జరిగిన సిఐటియు యంగ్ వర్కర్స్ జహీరాబాద్ క్లస్టర్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకిద్దాం ప్రజాస్వామ్యాన్ని కాపాడు కుందాం అంశంపై సెమినార్ లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ శాంతిని కోరేందుకు ప్రపంచంలో శాంతిని నెలకొల్పేందుకు కాకుండా అనేక సామ్రాజ్యవాద పెద్దపెద్ద దేశాలు తమ ఉనికి కోసం దేశాలకు దేశాలకు మధ్యఘర్షణలు నడుపుతూ ప్రజలు యువకులు కార్మికుల ఉపాధి ఉద్యోగు లపై ప్రభావం చూపేలా చేస్తున్నాయని, ప్రత్యేకించి అమెరికా ప్రపంచాన్ని తన గుప్పిట్లో పెట్టుకునేందుకోసం యుద్ధాలను చేస్తుందని, భారత దేశంలో కూడా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసు కుంటున్న అప్రజాస్వామిక విధానాలతో కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని అందుకే సామ్రాజ్యవాదాన్ని వ్యతిరే కించాలని, భారత ప్రజా స్వామ్యాన్ని కాపాడు కునేందుకు యువ కార్మికులు యువత ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలతో దేశంలో యువ కార్మికులపై పని భారం పెరగడంతో పాటు వేతనాలు తగ్గుతున్నాయని అన్నారు. వీటికి వ్యతిరేకంగా యువ కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు పోరాటాలు నడిపేందుకు సిఐటియు సిద్ధంగా ఉందని యువ కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహీంద్రా & అండ్ మహీంద్రా, మహీంద్రా ట్రాక్టర్, సీఐఈ, రాకుల్, పిరామల్ యూనియన్ల ప్రధాన కార్యదర్శిలు, యంగ్ వర్కర్ స్టీరింగ్ కమిటీ నాయకులు నరేష్ సందీప్ రెడ్డి ప్రతాపరెడ్డి నరసయ్య మహేశ్వర్ బాలరాజ్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డికి నేడు సీఎం రేవంత్ రెడ్డి

- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం
- భారీగా తరలిరావాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి పిలుపు

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి, ఆగస్టు 14:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నేడు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ మైదానంలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను మరింత పారదర్శకంగా, సులభంగా అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమానికి నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, సోషల్ మీడియా, అనుబంధ విభాగాల నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను



విజయవంతం చేయడంలో కాంగ్రెస్ శ్రేణులు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చి సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.